క్లుప్తంగా

కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళిక



నేరేడుచర్లలో మురుగు కాల్వలో పూడిక తీస్తున్న సిబ్బంది

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం 29వ రోజు వివిధ అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్తతో పాటు ఎరువుల తయారీ విధానంపై మున్సిపల్ సిబ్బంది వివరించారు. మురుగ కాలువలను శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను తొలగించి అవసరం ఉన్న చోట దోమల మందు పిచికారీ చేశారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బేతవోలులో బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ గురవయ్య

చిలుకూరు : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులను పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ గురవయ్య చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు బహూకరించిన ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ కోఆర్డినేటర్ నందకుమార్, సభ్యుడు సుధాకర్, ఉపాధ్యాయులు చందా సుధాకర్, కోటేశ్వరరావు, వీరబాబు, శౌరి, వెంకన్న, ఉపేందర్, కల్పన, శ్రీధర్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి : జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కె.యాకూబ్ పిలుపునిచ్చారు. సోమవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లతో సమావేశమై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అప్రజాస్వామిక చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పద్మ, లక్ష్మమ్మ, వంశీ, వెంకటమ్మ, వీరమ్మ, నాగమణి, మల్లేశ్వరి, విజయ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.


చిన కొండయ్యకు నివాళి



కొండయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : బీజేపీ సీనియర్ నాయకుడు ముప్పా చిన కొండయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిన కొండయ్య కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. చినకొండయ్య చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కేశగాని పాపయ్య, ఉపాధ్యక్షుడు నూకపంగు గుర్వయ్య, నాయకులు భిక్షపతి, శ్రీధర్, సతీష్, సంతోష్, గోపాల్‌రెడ్డి, పోలెబోయిన నాగరాజు, దుస్సా గోపి, గురుస్వామి పాల్గొన్నారు.

రీడింగ్ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



రీడింగ్ హాల్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ

నేరేడుచర్ల : నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఠాగూర్ ఆడిటోరియం రీడింగ్ హాల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ కోరారు. సోమవారం కళాశాలలో రీడింగ్ హాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. అకడమిక్ విద్యతోపాటు విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ ఇన్‌చార్జి జానకి రాంరెడ్డి, అధ్యాపకులు సైదులు, ప్రణతి, నర్సింహారావు, శ్రీనివాసులు, వెన్నెల, నరేందర్, సునిత, వెంకన్న, అంజయ్య, నర్సింహాచారి, ప్రసాద్, వీరునాయక్, అపర్ణ తపాల్గొన్నారు.

పాలేరు వాగును తోడేస్తుండ్రు!



వాగు నుంచి తెచ్చి ఒడ్డున పోసిన ఇసుకను ట్రాక్టర్లలో నింపుతున్న కూలీలు



నీటిలో నుంచి ఇసుకను తోడుతున్న దృశ్యం

- వాగు నుంచి ఆగని ఇసుక అక్రమ రవాణా
- వర్షాల్లేక పాలేరు వెనుక జలాల ప్రాంతంలో తేలిన ఇసుక మేటలు
- యథేచ్ఛగా తోడి తరలిస్తున్న ఇసుకాసురులు
- చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న మైనింగ్ అధికారులు
- అడ్డుకట్ట వేయాలని రైతుల వేడుకోలు

మోతె : మండలంలో నర్సింహాపురం, ఉర్లుగొండ, రావికుంటతండా, రంగాపురంతండా గ్రామాల పరిధిలోని పాలేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా ఆగడంలేదు. వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు లేకపోవడంతో పాలేరు జలాల వెనుక ప్రాంతమైన మోతె మండలంలోని వాగు పొడవునా భారీగా ఇసుక నిల్వలు తేలాయి. ఇంకేముంది ఇసుక వ్యాపారులకు కల్పతరువై కాసులు కురిపిస్తోంది. కొందరు ఇసుక వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తోడి యథేచ్ఛగా తరలించుకెళ్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులతోపాటు పోలీసులు తమకేమీ పట్టనట్టుగా వదిలేస్తున్నారు.

ట్రాక్టర్ల ద్వారా తరలింపు

పాలేరు వాగు పొడవునా లక్షల రూపాయల విలువ చేసే ఇసుక మేటలు ఉండడంతో వ్యాపారులు వాటిని తవ్వుతూ రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. పాలేరు వాగుకు పక్కనే తేలి ఉన్న ఇసుక దిబ్బలను తరలిస్తే తమ పొలాలకు నష్టం జరుగుతుందని ఎంత మొత్తుకున్నా ఇసుక వ్యాపారుల ఆగడాలు అడ్డుకట్ట వేసేవారు లేకుండా పోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక తవ్వకాలను అడ్డుకుంటాం

పాలేరు వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై దాడులు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే ఇసుక తవ్వకాలను అడ్డుకుంటాం.

– ఎం.వెంకన్న, తహసీల్దార్, మోతె

రాజకీయ నాయకుల అండదండలతో..

తుమ్మగూడెం, ఉర్లుగొండ, నర్సింహాపురం, రావికుంటతండా గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు తమ గ్రామాల నుంచి రోజుకు వందల ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నారు. ఇసుక తరలించే వారికి స్థానికంగా రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉండడం వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. అధికారులకు మామూళ్లు ఇవ్వాలని చెప్పి ఇసుక తరలించే ఒక్కో ట్రాక్టర్ నుంచి మధ్య దళారీలు వేల రూపాలయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ తంతు రాత్రివేళలో జోరుగా సాగుతోంది. స్థానికులు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రం రెవెన్యూ అధికారులు నామమాత్రపు దాడులు నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్ శాఖ వారు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలేరు వాగు పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలను ఆపి తమ పంటలు ఎండిపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మునగాల : ఆకుపాములలోని గురుకులంలో దోమల మందు పిచికారీ చేయిస్తున్న సిబ్బంది



నడిగూడెం : తెల్లబల్లిలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

మునగాల: హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జయమనోహరి అన్నారు. సోమవారం మునగాల మండలం ఆకుపాముల శివారులోని మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ గురుకులాన్ని సందర్శించారు. మునగాల పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో హాస్టల్ పరిసరాల్లో దోమల మందును పిచికారీ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయ బృందం, పీహెచ్‌సీ స్టాఫ్‌నర్సులు సునంద, శైలజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నడిగూడెం : పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి అన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం నడిగూడెం మండలం తెల్లబల్లిలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెంట కుప్పలు, పూల కుండీలు, వాడి పడేసిన టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పగిలిన కుండలు, వాడి వదిలిన కూలర్స్‌లో మురుగు నీరు నిల్వ ఉంచకుండా తొలగించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఏఎన్‌ఎంలు సుజాత, మంగ, రాధ, జ్యోతి, నడిగూడెం, ఎకలాస్‌ఖాన్‌పేట, రత్నవరం గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లను నియమించాలి



మాట్లాడుతున్న పల్లె వెంకట్‌రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో డాక్టర్లను నియమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి డిమాండ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని అనుములగూడెంలో పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రిలో మొత్తం 52 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం 15 మందే ఉండం సరైనది కాదన్నారు. పూర్తి స్థాయిలో డాక్టర్లు లేక రోగులకు సకాలంలో వైద్యం అందక చాలామంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాఱ. మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకుని ఆసుపత్రిలో డాక్టర్లను నియమించడం తోపాటు నూతనంగా నిర్మించిన భవనంలో డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేక సెంటర్ ప్రారంభించాలని కోరారు. సమావేశంలో నాయకులు రేపాకుల మురళి, శంభయ్య, గోవిందు, వెంకన్న, కోటేశ్వరరావు, కోటయ్య, గోవిందమ్మ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



గరిడేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బచ్చలకూరి వెంకటేశ్వర్లు



నేరేడుచర్ల : దాచారంలో కమిటీ సభ్యులు

గరిడేపల్లి : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం గరిడేపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యక్షుడిగా పోలె ప్రేమ్, ఉపాధ్యక్షులుగా మేదర రాంబాబు, పోలె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా చినపంగ నగేష్, బరిగెల వీరబాబు, సహాయ కార్యదర్శిగా మాతంగి అంజిబాబు, కోశాధికారిగా చిన పంగ సుధాకర్‌తోపాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పిట్ట వెంకటేష్, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దాచారం గ్రామ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నకిరేకంటి రామకృష్ణ, అధికార ప్రతినిధిగా పేర్ల గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా కోట లక్ష్మయ్య, పేర్ల సతీష్, ప్రధాన కార్యదర్శులుగా నాగెల్లి వెంకటేష్, నకిరేకంటి రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శులుగా సంపత్, ఆదిముల రాజు, సుధాకర్, సన్నీ, హుస్సేన్, కిరణ్, సాయి, జస్వత్, కార్తీక్ ఎన్నికయ్యారు.

ఆచార్యులగూడెంలో రెండు కమిటీలు..

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెంలో సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బొడ్డుపల్లి సైదులు, ఎంఎస్‌పీ అధ్యక్షుడిగా నెమ్మాది లాజర్‌లతోపాటు పలువురు సభ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, డాక్టర్ మొలుగూరి నాగరాజు, నాయకులు సిద్దెల శ్రీనివాస్, ఎంజెఎఫ్ మండల ఉపాధ్యక్షుడు మల్లెపంగు ఉపేందర్, నాయకులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు రిటైర్‌మెంట్ సహజం

- మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు



వెంకటేశ్వర్లు దంపతులను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

మునగాల: ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ సహజమని, రిటైర్‌మెంట్ అనంతరం ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. సోమవారం మునగాలలో ఎంపీడీఓ కార్యాలయంలో సబ్ ఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అయిన రావుల వెంకటేశ్వర్లు సన్మాన సభకు ఆయన హాజరయ్యారు. వెంకటేశ్వర్లు-ప్రమీల దంపతులను సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, మాజీ ఎంపీపీ ఎలకబిందు, మాజీ ఎంపీటీసీలు, పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో లబ్ధిపొందాలి



అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మఠంపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గిరిజనులు లబ్ధిపొంది ఆర్థికంగా ఎదగాలని ధర్తీ ఆబ జన్ భాగిదారీ అభియాన్ లైజనింగ్ అధికారి బి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మఠంపల్లి మండలం గుర్రంబోడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో కేంద్ర పభుత్వం ప్రవేశపెట్టిన ధర్తీ ఆబ జన్ భాగిదారీ అభియాన్‌పై సర్వే నిర్వహించేందుకు రామచంద్రాపురంతండా, కృష్ణాతండా, గుర్రంబోడు తండా, భీమ్లాతండా, భోజ్యాతండా, సుల్తాన్‌పూర్‌తండా పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశా వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, భావాసింగ్, గోపీనాథ్, లక్ష్మీభారతి, అంగన్‌వాడీలు ఉమాదేవి, సక్రి, పద్మా, కాంతి, ఆశా వలంటీర్లు రంగమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులకు భంగం కలిగించొద్దు



హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న అశోక్



మునగాల : ముకుందాపురంలో..

హుజూర్‌నగర్ : పౌర హక్కులకు ఎవరైనా సరే భంగం కలిగించొద్దని హుజూర్‌నగర్ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 11 వ వార్డులో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు పౌరహక్కులపై అవగాహన కల్పించి మాట్లాడారు. పౌరహక్కులకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సరిత, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, మెల్లచెరువు ముక్కంటి, చింతిరాల నాగయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపాలి

మునగాల: సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మునగాల తహసీల్దార్ రామ్మకృష్ణారెడ్డి కోరారు. సోమవారం ముకుందాపురంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. మనుషులంతా సమానమేనని, అంటరాని తనాన్ని పాటించడం నేరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎస్సీ కార్పొరేషన్ మండల ప్రత్యేక అధికారి నాగేందర్, ఆర్‌ఐ రామారావు, ఉపాధి ఏపీఓ శైలజ, గ్రామపంచాయతీ కార్యదర్శి జె.రాజేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా ముక్క వీరబాబు



చిలుకూరు : మండల కేంద్రంలోని కొత్త చిలుకూరు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకారం సంఘం నూతన చైర్మన్‌గా ముక్క వీరబాబును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో చైర్మన్ వీరబాబుతో పాటు డైరెక్టర్లుగా దొడ్డ రాంబాబు, కొడారు నర్సింహారావు, గండు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి వీరారెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అలస్కాని జనార్దన్, సురగాని యాదగిరి పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ప్రెసిడెంట్‌గా నాగేశ్వరరావు నాయక్



మఠంపల్లి: సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మఠంపల్లి మండలం జామ్లా తండాకు చెందిన బానోతు నాగేశ్వరరావు నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సేన రాష్ట్ర కమిటీ సమావేశంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మఠంపల్లిలో నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ తన నియమించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

దొరకని కూలీలు.. రైతుల ఇక్కట్లు!

- మేళ్లచెరువు మండలంలో ఒకేసారి పత్తి విత్తనాలు వేస్తుండడంతో కూలీల కొరత
- ఆటో చార్జీలు ఇచ్చి ఇతర ప్రాంతాల నుంచి రప్పించుకుంటున్న రైతులు
- రూ.300 నుంచి రూ.400 వరకు పెరిగిన కూలిరేట్లు



మేళ్లచెరువు మండల కేంద్రం శివారులో పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు

మేళ్లచెరువు : మండలంలో వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి అడపాదడపా కురుస్తున్నా వర్షాలతో రైతులు పత్తి, కంది పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. వర్షాలు పడుతున్న గ్రామాల్లో ఇప్పటికే రైతులు పత్తి విత్తనాలు విత్తుకోగా మరికొన్ని గ్రామాల్లో వాన కురిసి భూమి పదును ఉంటే విత్తనాలు విత్తుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఒకేసారి విత్తనాలు పెట్టాల్సి రావడంతో కూలీలు దొరక్క రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో కూలీకి రూ.300 నుంచి రూ.400 ఇచ్చినా దొరకడం లేదని, మరోపక్క విత్తన రేట్లు కూడా పెరగడంతో ఆర్థిక భారంతో సతమతమవుతున్నామని రైతులు వాపోతున్నారు.

ఇతర ప్రాంతాల నుంచి కూలీలు..

మండలంలో వానలు అప్పుడప్పుడు కురుస్తున్నాయి. వాన పడిన తెల్లారే విత్తనాలు వేయాల్సి రావడంతో గ్రామంలో ఉన్న కూలీలు సరిపోక చుట్టపక్కల గ్రామాలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో కూలీలకు ఆటో చార్జీలు సైతం ఇస్తున్నామని రైతులు అంటున్నారు. అడపాదడపా వచ్చిపోయే జల్లులకు విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉన్నందున విత్తనాలు వేసేందుకు తాము తొందర పడుతున్నా కూలీల సమస్య వేధిస్తోందని రైతులు అంటున్నారు.

పెరిగిన కూలిరేట్లు



వ్యవసాయ పనులు చేసే కూలీల రేట్లు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. విత్తనాలు, ఎరువులు, మందుల ధరల తోపాటు కూలీల రేట్లు పెరగడంతో రైతులకు కూడా పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి.

– అజ్మీరా వెంకట్ నాయక్, గాంధీనగర్‌తండా

కూలీలు దొరడం లేదు



పత్తి విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నా కూలీలు దొరకడం లేదు. గతేడాది కూలిరేట్లు రూ.300 వరకు ఉండగా ఈసారి రూ.400 వరకు పెరిగాయి. కూలీలు అడిగినంత కూలి ఇవ్వాల్సి వస్తోంది.

– పి.భాస్కర్‌రెడ్డి, కందిబండ

నిజాముద్దీన్ సేవలు చిరస్మరణీయం



నిజాముద్దీన్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. హుజూర్‌నగర్ మండలం లింగగిరిలో ఆదివారం మృతిచెందిన నిజాముద్దీన్ మృతదేహాన్ని సీపీఐ నాయకులు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సీపీఐ తరఫున నిజాముద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బీఆర్‌ఎస్ నాయకులు కూడా నిజాముద్దీన్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు ములకలపల్లి రాంబాబు, శీలం వెంకీ, కర్నె నాగరాజు, గొబ్బి రాము, కొమరబోయిన వెంకీ, సాయి, అన్ను పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఏజీపీగా ఫరీదొద్దీన్



జిల్లా ప్రధాన జడ్జిని కలిసిన ఏజీపీ ఫరీదొద్దీన్

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కోర్టు ఏజీపీగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఫరీదొద్దీన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఫరీదొద్దీన్ జిల్లా ప్రధాన కోర్టుతోపాటు, జిల్లా మొదటి అదనపు కోర్టులో మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం తరఫున సివిల్ కేసుల పరిష్కారం కోసం విధులు నిర్వహించనున్నారు. ఫరీదొద్దీన్ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారదను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జికి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిర రాజు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ షఫిఉల్లా, న్యాయవాదులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

నడిగూడెం : ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి యలమర్తి రాము అన్నారు. సోమవారం మండలంలోని తెల్లబల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్‌పీ మండల కన్వీనర్ మిట్టగణుపుల మోష, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు దున్నా నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు చేకూరు కృష్ణ పాల్గొన్నారు.

సుదీర్ఘకాలం సేవలు అభినందనీయం

సూర్యాపేటటౌన్ : సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలు అందించడం అభినందనీయమని ఎస్పీ కె.నరసింహ అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న ఎస్‌ఐ ఖాజా మొయినుద్దీన్, ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో పని చేస్తున్న ఏఆర్ ఎస్‌ఐ వెంకటనారాయణ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఇద్దరిని ఎస్పీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, ఏఓ మంజు భార్గవి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, కుటుంబీకులు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారి నవరాత్రోత్సవాలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామంలోని శ్రీనామేశ్వర స్వామి ఆలయ ప్రాగణంలో ఉన్న బ్రహ్మ సమేత శ్రీసరస్వతి దేవి ఆలయంలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ ప్రధాన అర్చకుడు మునగలేటి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అమ్మవారికి అభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.